లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● న్యాయమూర్తి శ్రీవాణి

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి శ్రీవాణి

సూర్యాపేట లీగల్, మే 24 : కాలయాపన లేకుండా కేసులను పరిష్కరించుకునేందుకు జూన్ 8న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి అన్నారు. శుక్రవారం సూర్యాపేట కోర్టు ఆవరణలో బీమా కంపెనీ వారితో ఏర్పాటు చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ కేసుల్లో రాజీపడి సమయాన్ని, బంధాలను కాపాడుకోవాలని సూచించారు. సూర్యాపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.లింగయ్య, ప్రభుత్వ న్యాయవాది డి.మల్లయ్య పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

● నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు పెంచాలి : కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

చివ్వెంల : బీబీగూడెం నర్సరీలో మొక్కలు పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

చివ్వెంల, మే 24 : మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని బీబీగూడెంలో గల నర్సరీని ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు పెంచాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా నర్సరీలో ఉన్న మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని మొక్కలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఇప్పటికే 60 వేల ఫ్రూట్ బేరింగ్ మొక్కలు తమిళనాడు నుంచి తెప్పించడం జరిగిందన్నారు. నర్సరీల్లో పని చేస్తున్న కూలీల చెల్లింపుల వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద వాటరింగ్ డే సందర్భంగా మొక్కలకు నీరు పోశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శివగంగ ఎత్తిపోతల పథకం పరిశీలన

పాత వెల్లటూరులో శివగంగ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న సీఈ రమేశ్‌బాబు

చింతలపాలెం, మే 24 : మండలంలోని పాత వెల్లటూరు గ్రామంలో నిర్మించిన శివగంగ లిఫ్ట్‌ను నీటి పారుదల శాఖ ముఖ్య ఇంజినీర్ (సీఈ) రమేశ్‌బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు శివగంగ లిఫ్ట్‌ను పరిశీలించినట్లు తెలిపారు. లిఫ్ట్ పైపులైన్ల లీకేజీలు, పంప్‌హౌజ్‌కు సంబంధించిన మరమ్మతుల గురించి రైతులతో మాట్లాడినట్లు చెప్పారు. వచ్చే సీజన్‌లో ఎత్తిపోతలను పూర్తిస్థాయిలో నడిపేందుకు తగిన ప్రతిపాదనలు చేస్తామన్నారు. సీజన్ ప్రారంభం నాటికి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని వివరించారు. అనంతరం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలోని అపర్ణ సమేత కైలాసచలనాథ స్వామి దేవాలయం సమీపంలోని కత్తవాగుపై వంతెన నిర్మాణ ప్రాతిపాదిత స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఈ నర్సింహారావు, ఈఈ శ్రీనివాస్, డీఈ స్వామి, ఏఈ నాగార్జున, శివగంగ లిఫ్ట్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, సీతారెడ్డి, మంద ప్రసాద్, కోట్యానాయక్, బాలిరెడ్డి, కొండారెడ్డి, సురేశ్, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

జిల్లా కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, మే 24 : సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఇంటర్ సంప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 21 సెంటర్లను ఏర్పాటు చేయగా మొదటి రోజు 872 మంది విద్యార్థులకు గాను 824 మంది హాజరయ్యారు. ఇందులో జనరల్ విభాగంలో 701 మందికి గాను 666 మంది హాజరు కాగా 35 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఓకేషనల్ విభాగంలో 171 విద్యార్థులకు గాను 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా అధికారి కృష్ణయ్య పరిశీలించారు. మొదటి రోజు పరీక్ష సజావుగా ముగిసినట్లు ఆయన తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

హుజూర్‌నగర్, మే 24 : ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన హుజూర్‌నగర్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ పరిధిలోని మగ్ధుమ్‌నగర్‌కు చెందిన జడ నాగయ్య (45) తన ట్రాక్టర్‌తో పోతిరేని కుంటచెరువు మట్టిని తన పొలానికి తరలిస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. నాగయ్య చిన్న కుమారుడు భానుప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, MADDIRALA NARISI REDDY (Old Name), S/o. Krishna Reddy, Resident of H.No. DS158D, Priyanagar Colony, Ramapuram (Vill), Mellachervu (MD), Suryapeta (DT), Pin-508 246, Telengana. I have Changed My Name as MADDIRALA NARSI REDDY (New Name), S/o. Krishna Reddy. Here after My Name is known as MADDIRALA NARSIREDDY (New Name), S/o. Krishna Reddy.

డాక్యుమెంట్ పోయినది
★ షేక్ సమీన, D/o. షేక్ ఖదీర్ పాషాకు చెందిన డాక్యుమెంట్ (No. 1553/2006) నల్లగొండ పట్టణంలో శ్రీరాంనగర్ నుండి రహమత్ నగర్ Autoలో ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు సం॥ 7569233746.
NT-NLG

పాస్‌పోర్ట్ పోయినది
మహమ్మద్ అబ్దుల్ సాజిద్, S/o. మహమ్మద్ అబ్దుల్ హమీద్, ఇంటి నెం. 7-110, ఆముదాల బజార్, సంస్థాన్ నారాయణపురం (మం.), నల్లగొండ జిల్లా. నివాసి యొక్క పాస్‌పోర్ట్ (No. K5276546), ఆముదాల బజార్ సంస్థాన్ నారాయణపురం నుండి నారాయణపూర్ బస్‌స్టాండ్‌కి ప్రయాణిస్తుండగా పోయినది. దొరికిన వారు సంప్ర.:
9652317575

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | నకిరేకల్ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తుంగతుర్తి : 9182777638

ప్రశ్నించే గొంతుకకు అండగా నిలుద్దాం

● రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిద్దాం
● మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

బొడ్రాయిబజార్ : మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సన్మానిస్తున్న న్యాయవాదులు

బొడ్రాయిబజార్ : పట్టణంలోని 9వ వార్డులో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, మే 24 : ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన గొంతు ప్రశంసించే గొంతుగా మారిందని ఇక నిరుద్యోగులు, పట్టభద్రుల పక్షాన కాంగ్రెస్ అభ్యర్థి ప్రభుత్వాన్ని ఏం ప్రశ్నిస్తాడని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కావునా ఖమ్మం-వరంగల్-నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఉన్నత విద్యావంతుడు, ప్రభుత్వాన్ని ప్రశ్నించగల వాక్‌చాతుర్యం, పోరాట పటిమ ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులను ఓటును అభ్యర్థించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి గత ప్రభుత్వ పథకాలను కూడా కొనసాగించడం లేదన్నారు. రాష్ట్రంలో ఐదు నెలల్లో విద్యుత్ నిర్వహణను ఆగం చేసిందని, ఆస్పత్రుల్లో సెల్‌ఫోన్ వెలుతురులో ఆపరేషన్లు చేసే దుస్థితికి చేరుకున్నట్లు చెప్పారు. డూప్లికేట్ మందులు మార్కెట్‌లోకి విచ్చలవిడిగా వస్తున్నా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందనానరు. రాష్ట్రంలో వెయ్యి గురుకులాలను ఏర్పాటు చేసి, ఆదర్శవంతంగా నిర్వహించి, అద్భుత మెనూను అందించిన ఘనత కేసీఆర్‌దే దక్కినట్లు చెప్పారు. ప్రస్తుతం వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని దుయ్యబట్టారు. నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని దాట వేస్తున్నారని, రైతు పండించిన పంటకు బోనస్ కూడా ఇవ్వడం లేదన్నారు. బీజేపీ అభ్యర్థి 32 సంవత్సరాలుగా పోటీ చేస్తూనే ఉన్నాడని, పోలింగ్ రోజున కనబడి తర్వాత కనిపించకుండా పోతాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, న్యాయవాదులు గొంద్రాల అశోక్, నల్లగుంట్ల అయోధ్య, దావుల వీరప్రసాద్‌యాదవ్, చిప్పలపల్లి చిరంజీవి, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, డపుకు మల్లయ్య, తలమళ్ల హసేన్, జటంగి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని ఎండ్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట్ల సుదర్శన్‌రెడ్డి, రవి, నవీన్‌గౌడ్, సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించాలని పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో దూపటి రవీందర్, నరోత్తమ్‌రెడ్డి, బర్ల వెంకన్న, మూల వెంకట్‌రెడ్డి, యాకూబ్‌నాయక్, కరుణాకర్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని రావులపల్లి, మానాపురం, ఎనకుంట, రావులపల్లి ఎక్స్‌రోడ్‌తండా, రామన్నగూడెంతండాలో రాకేశ్‌రెడ్డి గెలుపును కోరుతూ బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు దశరథ, పూర్ణ, మనోజ్, ప్రసాద్, మాజీ సర్పంచులు వెంకన్న, గోపాల్, వీరన్న, ఎంపీటీసీలు నరేశ్, భూక్యా ధర్మ, రాములునాయక్ పాల్గొన్నారు.

మఠంపల్లి : ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి అండగా నిలిచి గెలిపిద్దామని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అన్నారు. మండల కేంద్రంలో రెవెన్యూ, ఎంపీడీఓ, వ్యవసాయ శాఖతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణ సముదాయాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిండిప్రోలు రామచంద్రయ్య, మామిడి శ్రీనివాస్, చిన్నపంగు రాజీవ్, బేత శివారెడ్డి, శ్రీనివాస్, జోసఫ్, నరసింహారావు పాల్గొన్నారు.

పాలకవీడు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నాడు. మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మంద నాగయ్య, సతీశ్, సైదులు, వీరబాబు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యరథి రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ, మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు రాజేశ్, శ్రీను, రాములు, వెంకన్న, సుందరయ్య, వినాయకరావు, చిన్నయ్య, రాము, రామకృష్ణ, భరత్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి అన్నారు. తాసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రధాని సైదులు, నాయకులు మాశెట్టి శ్రీహరి, రాం సైదులు, మేకల శోభన్‌బాబు, అప్పన్నపేట ఎంపీటీసీ కడప ఇసాక్, బానోతు వెంకటేశ్వర్లు, పెండెం వీరయ్య, అంజి, రాజ్‌మహ్మద్, వెంకట్రాములు, వినోద్ పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి : మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్ : శాసనమండలిలో విద్యావంతుల పక్షాన ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి తిరిగి పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మద్దూరి కుమార్, మచ్చ రాము, బొడ్డు దుర్గయ్య, అనుములపురి రాంబాబు, గుంజ శ్రీనివాస్, షేక్ నయీమ్ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : ఎండ్లపల్లిలో ఇంటింటి ప్రచారంలో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : రావులపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

మఠంపల్లి : మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

పాలకవీడు : పాలకవీడులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి : గరిడేపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆన్‌లైన్ నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలి

బొడ్రాయిబజార్, మే 24 : సోషల్ మీడియా, ఆన్‌లైన్ ద్వారా జరిగే నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఏఆర్ ఏఎస్పీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా షీటీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. సమస్యలుంటే మహిళలు ధైర్యంగా షీ టీమ్ లేదా డయల్ 100కు తెలుపాలన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో అనుకూలంగా స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం పోలీస్ కళాబృందం వివిధ సామాజిక అంశాలపై తమ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఆర్ఓ జ్ఞానేశ్వరి, పట్టణ మిషన్ కో-ఆర్డినేటర్ శ్వేత, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, సూర్యాపేట షీటీమ్ ఏఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, గోపి, చారి, కృష్ణ, గురులింగం పాల్గొన్నారు.

ఎంఈఓకు స్కూల్ యూనిఫామ్స్ అందజేత

మోతె : ఎంఈఓ గోపాలరావుకు స్కూల్ యూనిఫామ్స్ అందజేస్తున్న మహిళా సంఘాల సభ్యులు

మోతె, మే 24 : మండలంలోని మహిళా సంఘాల ద్వారా కుట్టించిన ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్‌లను ఎంఈఓ గోపాల్‌రావుకు అందజేయడం జరిగిందని ఏపీఎం వెంకయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో 1,765 విద్యార్థులు ఉండగా, వారికి సంబంధించిన స్కూల్ యూనిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం 244 యూనిఫామ్‌లను ఎంఈఓకు అప్పగించినట్లు చెప్పారు. మిగతావి జూన్ 5లోపు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పద్మ, నిర్మల పాల్గొన్నారు.

యూనిఫాంలను సకాలంలో అందించాలి

నూతనకల్ : యూనిఫాంలను సకాలంలో కుట్టి ప్రభుత్వ పాఠశాలలకు అందించాలని ఏపీఎం కరుణాకర్ అన్నారు. మండలంలోని తాళ్లసింగారం గ్రామంలో గల యూనిఫాం కుట్టు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం మహిళ సంఘాల సభ్యులకు చేయూతనివ్వాలన్నా ఉద్దేశ్యంతో మహిళలకు బడి పిల్లల యూనిఫాంలు కుట్టే అవకాశం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీలు ముత్తయ్య, సరస్వతి పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయాలి

● పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె.హరీశ్

ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న జిల్లా మేనేజర్ హరీశ్

అర్వపల్లి, మే 24 : ఆయిల్‌పామ్ తోటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా వృద్ధి చెందవచ్చని పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె.హరీశ్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామంలో మన్నెం సదాశివరెడ్డి సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. నీటి వసతి ఉన్న రైతులు ప్రభుత్వం అందించే రాయితీలు సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్ తోటలు సాగు చేయాలని కోరారు. తోటల్లో యాజమాన్య పద్ధతులు ఎప్పటికప్పుడు రైతులకు అందజేస్తామని, తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో ఈ పంటను సాగు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జూనియర్ మేనేజర్ శశికుమార్, క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు పాల్గొన్నారు.

28న వర్ధమానుకోటలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ మహోత్సవం

నాగారం, మే 24 : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఈ నెల 28న వీరబ్రహ్మేంద్రస్వామి పండుగ మహోత్సవం ప్రారంభం కానున్నట్లు దేవాలయ చైర్మన్ పోతులాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల సందర్భంగా బ్రహ్మంగారి ఏడవ తరం మనుమడు, పూర్వక పీఠాధిపతులు వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి వార్ల జేష్ట కుమారుడు వెంకటాద్రిస్వామిచే కల్యాణ మండపం, ఆర్చ్ ప్రారంభోత్సవం జరుగనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

వడదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్, మే 24 : వేసవి ఎండల దృష్ట్యా ప్రతి ఒక్కరూ వడదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వడదెబ్బకు తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనుముల రవీందర్ పాల్గొన్నారు.

నాటు సారా పట్టివేత

● 600 కిలోల పట్టిక, 100 కిలోల బెల్లం స్వాధీనం

కోదాడ రూరల్, మే 24 : నాటు సారా, బెల్లం, పట్టికను పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. నడిగూడెం మండల చనుపల్లి గ్రామ శివారులో బైక్‌పై తరలిస్తున్న ఆరు లీటర్ల సారాను, అలాగే కోదాడ పట్టణం ఖమ్మం క్రాస్‌రోడ్ వద్ద బోలేరో వాహనంలో తరలిస్తున్న 600 కిలోల పట్టిక, 100 కిలోల బెల్లంను సమాచారం మేరకు రైడ్ చేసి పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

విత్తనాల కొనుగోళ్ల లో జాగ్రత్తలు పాటించాలి

● జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

తాళ్ల కాంపాండ్‌లో రైతుల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్/పెన్‌పహాడ్/ ఆత్మకూర్.ఎస్/ మునగాల/ మోతె/ చిలుకూరు, మే 24 : వానకాలం పంటల సీజన్‌లో రైతులు పత్తి, వరి తదితర పంటల విత్తనాలు కొనేప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లకాంపాడ్ గ్రామంలో విత్తన కొనుగోళ్లపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు విత్తనాలు కొనేప్పుడు బిల్లులు, రసీదులు తీసుకోవాలన్నారు. వాటిని పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా దాచి ఉంచాలన్నారు. విత్తనాలను లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే కోనుగోలు చేయాలని సూచించారు. పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే పెన్‌పహాడ్ మండలంలోని మాచారం, నూర్జాన్‌పేట గ్రామాల్లో ఏఓ కృష్ణసందీప్, ఆత్మకూర్.ఎస్ మండల పరిధిలోని పాత సూర్యాపేటలో ఏఓ దివ్య, మునగాల మండలం గనపవరంలో ఏఓ అనిల్‌మార్, మోతె మండలం బీక్యాతండాలో ఏఈఓ కార్తీక్, చిలుకూరు మండలం నారాయణపురంలో ఏఈఓ చంద్రశేఖర్ రైతులకు విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

సమయపాలన పాటించని వైద్యాధికారిపై మండల సభ ఆగ్రహం

మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతిభిక్షం

నేరేడుచర్ల, మే 24 : మండలంలోని పెంచికల్‌దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమయ పాలన పాటించడం లేదని, కిందిస్థాయి సిబ్బందిపై అజమాయిసీ లేకపోవడంతో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకుమళ